'శారద' నుండి

## శారద వనవిహారము

అతియొక పూలతోఁట సహచయిఁ బరుణోదయమల్లమల్లెపూఁ
బొదకడఁ బైడిగిరీటము పోల్కి నిలంబడి యల్లనల్లనన్
గదలుచుఁ బువ్వు పువ్వు రవగాలిగి మోహానృత్యమాడు నా
ప్పిదమును గాంచు కన్నె దెస వేయుచ మించుకసేపు చూపులన్.

చ. ఒరయుచుఁ బూలయందమును నొయ్యారముగా సఖచందమామతో
దొరసెడు నెన్నొసంటఁబడు తుమ్మెదరెక్కలవంటి లేఁతముం
గురులెగనెత్తికొంచుఁ గొనగోళ్ల ముద్దులు మూటగట్టు న
చ్చియుతక పేరుదాల్చి విలసిల్లును శారదయన్ సువర్ణముల్.

చ. మడచిన పుస్తకంబువలె మాపుల సెజ్జపయిన్ బరుండి క
న్మ్రొడుచు నలంగెనో నపయునో జడపూవులటంచు వాడుచూ
పెడు పువు కంటఁబడ్డఁ గదుబెగ్గలి బిక్కమొగంబు వైచు నె
ల్లెడఁగనునామెపూవు తొకి యెత్తుగఁ బ్రాణము తొక్కయెత్తుగన్.

చ. ఆఅవిరిమోజు, విచ్చుసొగసౌ సునుతెక్కలతోడ నూగు క్రొ
వ్విరి నతితృష్ణ, దాస బ్రభవించి గుబుల్కొను తావితీవిపై
మటలు గదించి లోకము సమస్తము పుష్పమయంబెయైన సుం
దరపుయిమెంతయొప్పునోగదా, యనియామె తలంచు మాటికిన్.

## 'సంజయ రాయబారము' నుండి

### ధర్మజునకు ధృతరాష్ట్రుని సందేశము

మ. తనయున్ నాయెడ భక్తియుంచు నొక యందంతయుం బ్రాపించినా
జనుషాంధత్వమునే గణింపక కులాచారంబు శాస్త్రంబు నొ
ప్పని రాజ్యార్హత గట్టిపెట్టనది సైపన్ రానిదే యయ్యయో ద
ప్పని పైపోయెను నాకు నోపరుని దుర్లంఘంబె ముంచెన్ ననున్.

మ. వెనుకన్ ముందును జూడకుండ జూచి కిటు గావింపంగ వల్దంచు నె
త్తిని నోరెత్తుక చెప్పిచెప్పి విసువైతెన్ నాకుఁ దానేమొ మం
చిని కాలంబును జెప్పి చికొనియెన్ జేసేతులం దెచ్చిపె
ట్టిన రాజ్యార్హత యన్నదే పసరువెట్టెన్ గొంప కీనాటికిన్.

పిడికద్దానిని పట్టి యెల్లపుడు తా ప్రేలాడుచున్నాఁడు నా
కొడుకీ కొమ్ముల కెక్కి పెట్టినది [illegible] నాకుఁ ద
మ్ముఁడునై యుండిన పాండురాజయును మోమోటంబుచే నైన నే
సదిరాకుండఁ [illegible]లంబు గావ మనదే సర్వంబు భారం బికన్.

ఎటులీ విచ్చితి నర్ధరాజ్యమును నాదే కాదె రాజ్యం బెటో
యటు దేవ్యాముచేసినో తిరిగి సంప్రాప్తించినన్ మాన వి
ప్పటికా మౌఢ్యము వాడిసూదిమొన మోపంబడ్డ మాత్రంబె యి
చ్చుటకే నొల్లనటంచు మాట కెదిరించున్ బల్కు నీరీతిగన్.

